క్లుప్తంగా

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



రామాయణ గ్రంథాన్ని ఊరేగిస్తున్న సభ్యులు

కొత్తూరు: కొత్తూరు పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలోని హనుమాన్ ఆలయంలో బుధవారం మార్వాడి భక్తమండలి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో 101 గురువారాల పాటు సుందరాకాండ 100 పారాయణలు చేసినట్లు తెలిపారు. ఆలయ ధర్మకర్తలు రాజేంద్రప్రసాద్, సురేంద్రప్రసాద్‌లతో కలిసి రామాయణ గ్రంథాన్ని భక్తి గీతాలు ఆలపిస్తు, నృత్యాలు చేస్తు ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు విద్యాసాగర్, ఉమారాణి, నేమ్‌చందర్, అరవింద్, అశోక్, నిర్మల్, బాబులాల్, జగదీష్, భవానీశంకర్, దేవేందర్ ముదిరాజ్, నాగరాజుచారి, శివాచారి, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్



కేఎల్‌ఆర్‌తో కాంగ్రెస్ నాయకులు

తుక్కుగూడ: నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్ సూచించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, నగరంలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారెంటీలు, సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బాకీ జాన్, ప్రభాకర్, నర్సింగ్, శ్రీనివాస్, బాలరాజ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యా వలంటీర్‌కు వేతనం అందజేత



విద్యా వలంటీర్‌కు వేతనం అందజేస్తున్న వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్

కొందుర్గు: విద్యా వలంటీర్‌కి జూన్ నుంచి నవంబర్ వేతనాన్ని వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్ అందజేశారు. కొందుర్గు మండల కేంద్రంలోని దళితవాడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని పాఠశాల హెచ్‌ఎం ఆయన దృష్టికి తెచ్చారు. స్పందించిన అతను ప్రయివేట్ విద్యా వలంటీర్‌ను నియమించుకోవాలని హెచ్‌ఎం ప్రేమ్‌సాగర్‌కు సూచించారు. విద్యావలంటీర్‌కు ప్రతినెల ఇవ్వవలసిన వేతనాన్ని తను చెల్లిస్తానని హెచ్‌ఎంకు హామీ ఇవ్వడంతో విద్యావలంటీర్‌ను నియమించుకున్నారు. ఈ సందర్భంగా విద్యావలంటీర్ పని చేసిన కాలానికి రాజేష్‌పటేల్ బుధవారం రూ. 25 వేలు అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు రాజేష్‌పటేల్‌ను అభినందించారు.

వైభవంగా పల్లకీ సేవ

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని జిన్నాయిగూడ శ్రీ లక్ష్మీనరిసింహా స్వామి ఆలయంలో బుధవారం వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. అమావాస్య సందర్భంగా స్వామి వారికి అష్టోతర నామార్చన, సప్తహారతి, ప్రత్యేక అలంకరణ తదితర కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ మాఢ వీధుల్లో పల్లకీ సేవలో శ్రీలక్ష్మీనరిసింహా స్వామి దంపతులను ఊరేగించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శివశంకర్, పూజారులు మురళీశర్మ, అజయ్‌శర్మ, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓల వినతి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఎల్‌ఓలు

కేశంపేట: తమకు రావాల్సిన రెమ్యునరేషన్‌ను విడుదల చేయాలని కోరుతూ బీఎల్‌ఓలు తహశీల్దార్ అజీంఅలీకి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వారు నిర్వహించిన విధులకు సంబంధించిన డబ్బులను ఇవ్వాలని బీఎల్‌ఓలు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో శశికళ, జయమ్మ, ప్రేమలత, ఈశ్వరీబాయి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు నోచుకోని రెడ్డి చెరువు!

- ప్రమాదకరంగా రహదారి
- పట్టించుకోని అధికారులు
- తక్షణమే పనులు చేయాలని స్థానికులు, రైతుల మొర



నాదర్‌గుల్‌లోని రెడ్డి చెరువు కట్ట రహదారి

బడంగ్‌పేట్: గత ప్రభుత్వంలో చివరి దశలో రోడ్లకు ప్రాధాన్యత నిచ్చి ప్రధాన రహదారులను అభివృద్ధి చేసుకుంటూ వచ్చిన సంగతి విధితమే. అలాగే కొలువుదీరిన కొత్త ప్రభుత్వంలో లింక్ రోడ్ల విస్తరణకు కూడా ప్రాధాన్యత ఇచ్చి రోడ్లను వెడల్పు చేసి ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లోని రెడ్డి చెరువు వెడల్పునకు నోచుకోక నిత్యం పలు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు రైతులు వాపోతున్నారు. నాదర్‌గుల్‌నుంచి కమ్మగూడ, కుర్మల్‌గూడ, జీఎస్‌ఎస్ యూఆర్‌ఎం గృహ సముదాయాలు, ఇందిరానగర్, గంగిరెడ్డుల కాలనీలతో పాటు సుమారు 50కి పైగా కాలనీలకు ఈరోడ్డే ప్రధాన రహదారి. ఈ రెడ్డి చెరువు కట్ట ఇరుకుగా ఉండి, లోతైన ప్రాంతంగా ఉండడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. పెద్ద వాహనం వస్తే మరో వాహనం వెళ్లడానికి వీలుఉండదు. రెడ్డి చెరువు కట్ట మూడు మలుపులు తిరిగి ఉండటంకూడా ప్రమాదాలకు ఓ కారణంగా చెబుతున్నారు. రైతులు నిత్యం ఈ చెరువుకట్టపై నుంచే తమ పొలాలకు రాకపోకలు సాగిస్తుంటారు. చెరువుకట్టకు ఒకవైపు పట్టా భూమి, మరోవైపు ప్రభుత్వ భూమి ఉంది. అరకిలోమీటర్ మేరా ఉన్న ఈ కట్టను ప్రభుత్వ భూమిలో నుంచి వెడల్పు చేస్తే జరగబోయే ప్రమాదాలకు చెక్ పెట్టొచ్చు. నిత్యం భారీ వాహనాలతో పాటు, స్కూల్ బస్సులు, ఆర్టీసీ బస్‌లు, కార్లు, బైకులు ప్రైవేట్ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. కట్ట ఇరుకుగా ఉండటం, మలుపులులతో ఉండడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి రెడ్డి చెరువు కట్ట రోడ్డును వెడల్పు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పొలాల్లోకి వెళ్లాలంటే భయం వేస్తుంది..



మా పొలాల్లోకి వెళ్లాలంటే ఈ చెరువుకట్ట రోడ్డే మా గ్గం. తెల్లవారు జాము న వెలుతున్న మాలాంటి రైతులకు భయంభయంగా కట్ట దాటవలసి వస్తుంది. రోడ్డు ఇరుకుగా ఉండడంతో ఏ బండి సడన్‌గా వచ్చి గుద్దుతుందోనని గుబులైతుంది. ఎదురెదురుగా రెండు కార్లు పోలేక పోతున్నాయి. ప్రభుత్వం ఆలోచన చేసి కట్ట రోడ్డును పెద్దగా చేయాలి.

– గడ్డం బుచ్చిరెడ్డి, నాదర్‌గుల్

పనులు చేయించాలని అధికారులకు విన్నవించాం..



రెడ్డి చెరువు రోడ్డును వెడల్పు చేయాలని ఏడాదిన్నర క్రితం కమిషనర్‌కు స్థానిక మంత్రికి, మేయర్‌కు వినతి పత్రాలు అందచేశాను. సానుకూలంగా అధికారులు స్పందించారు. కానీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. ఈ విషయంలో పట్టించుకునే పాలకులే కరువయ్యారు. కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వంలోనైనా సమస్య పరిష్కరించాలి.

– నిమ్మల సునీత, కార్పొరేటర్

వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ

మహేశ్వరం: మన్సాన్‌పల్లి గ్రామంలో నెర్రం లక్ష్మీ జగన్ గౌడ్, వారి కుమారులు స్వగృహంలో అయ్యప్ప మహాపడిపూజ వైభవంగా నిర్వహించారు. కిట్టు గురుస్వామి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భజనలు, భక్తి గీతాలు ఆలపించారు. అభిషేకం, నవగ్రహాల పూజ, పంచామృతాభిషేకం, కలశ పూజ, చేశారు. అనంతరం స్వాములకు అన్నదానం చేశారు. జేడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. సర్పంచ్ కంది అరుణరమేష్, ఉప సర్పంచ్ నర్సింహా యాదవ్, మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మర్యాద రాఘవేందర్‌రెడ్డి, సామ జాన్‌రెడ్డి, మురళిధర్ రెడ్డి, గురు స్వాములు పబ్బ రాఘవేందర్ గౌడ్, పబ్బ ఆంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు: మండల పరిధిలోని కొత్తగూడ చౌరస్తా వద్ద గురుస్వామి బొక్క సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు పి శ్రీనివాస్‌గౌడ్, కుమార్, సాధ మల్లారెడ్డి సమక్షంలో అయ్యప్పకు అభిషేకం, పూజ అనంతరం పడి పూజ నిర్వహించారు. గురుస్వామి సురేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప పడిపూజలో స్వాములు



మహేశ్వరం: పూజలో తీగల కృష్ణారెడ్డి

నేడు పీవీటీ మార్కెట్ లక్కీ డ్రా



మాట్లాడుతున్న కైరంకొండ ధనుంజయ

హుడాకాంప్లెక్స్: పీవీటీ మార్కెట్ 20వ వార్షికోత్సవం సందర్భంగా అక్టోబర్ 9 నుంచి డిసెంబర్ 13 వరకు నిర్వహించిన లక్కీ స్కీమ్‌కు సంబంధించిన లక్కీ డ్రా గురువారం తీయనున్నట్లు మార్కెట్ మర్చంట్ కమిటీ అధ్యక్షుడు కైరంకొండ ధనుంజయ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయంత్రం 5 గంటలకు లక్కీ డ్రా ఉంటుందని తెలిపారు. లక్కీ స్కీం పరిధిలో దుస్తువులు కొనుగోలు చేసిన వినియోగదారులకు ధన్యవాదాలు తెలిపారు. పీవీటీ మార్కెట్ పౌండర్స్ కమిటీ చైర్మన్ చిలువేరు చంద్రయ్య, అధ్యక్షుడు భారత పురుషోత్తం, కమిటీ సభ్యులు, పీవీటీ మర్చంట్ కమిటీ సభ్యులు, వ్యాపారస్తులు, కొనుగోలుదారుల సమక్షంలో తీయనున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో బొడ్డు శ్రీధర్, భువనగిరి శ్రీనివాసులు, తడక కృష్ణ, చెరుకు భిక్షపతి, మానుపూరి ప్రసాద్ కుమార్, సురేశ్, పొట్ట రెడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

సబితారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



హుడాకాంప్లెక్స్: సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



ఎమ్మెల్యే సబితారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాలనీల ప్రతినిధులు

కందుకూరు: మహేశ్వరం ఎమ్మెల్యేగా విజయం సాధించిన సబితారెడ్డిని మండలానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు పలువురు బుధవారం ఆమె నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు టి ఇందిరాదేవేందర్, సర్పంచ్ భూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జంగయ్య, దేవేందర్, బీఆర్‌ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి, లచ్చానాయక్, జంగారెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

మీర్‌పేటలో..

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ 3వ డివిజన్‌కు చెందిన కాలనీల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు సిరూర్ బాల్‌రాజ్, కాలనీవాసులు ప్రభాకర్ రావు, విజయ్‌కుమార్, ఓంకుమార్, స్వామిరెడ్డి, వీర్రాజు, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

హుడాకాంప్లెక్స్‌లో..

హుడాకాంప్లెక్స్: నియోజకవర్గ బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శులు బేర బాలకిషన్, మురుకుంట్ల అరవింద్ శర్మలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో సరూర్‌నగర్, ఆర్‌కేపురం డివిజన్లలో తన విజయం కోసం పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం



చౌలపల్లిప్రతాప్‌రెడ్డి, మామిడిశ్యాంసుందర్‌రెడ్డిని సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

షాద్‌నగర్‌రూరల్: పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీఎమ్మెల్యే చౌలపల్లిప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మామిడిశ్యాంసుందర్‌రెడ్డిని బుధవారం గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు గౌడ సంఘం నాయకులు ఎంతో కృషి చేశారన్నారు. గౌడ సంఘానికి కాంగ్రెస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, రవీందర్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మారుతిగౌడ్, శ్రీశైలంగౌడ్, విఠల్‌గౌడ్, శేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ మండల అధ్యక్షుడిగా రవీందర్



నియామక పత్రం అందుకుంటున్న చింతపట్ల రవీందర్

బడంగ్‌పేట్: తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన బాలాపూర్ గ్రామానికి చెందిన చింతపట్ల రవీందర్ సేవలను గుర్తిస్తూ సంక్షేమ సమితి బాలాపూర్ మండల అధ్యక్షుడిగా ఆయనను నియమించింది. జీహెచ్‌ఎంసీ పరిధిలోని కొత్తపేటలో బుధవారం మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన వారికి తగిన ప్రాధాన్యత కల్పించారు. అందులో భాగంగానే బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామానికి చింతపట్ల రవీందర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రూబి స్టీఫెన్సన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ కోసం అనేక ఉద్యమాలు, రాస్తారోకోలు, ధర్నాల్లో పాల్గొన్న తనను గుర్తించడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా ఉద్యమకారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి పిండిగ వెంకన్న, సమితి ఉపాధ్యక్షుడు బీరెల్లి వెంకట్‌రెడ్డి, యుగంధర్‌శర్మ, వేద భవానీ, అశోక్, కృష్ణగుప్తా, శివకుమార్, అరీఫ్ తదితరలు పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే రిజర్వేషన్లు కల్పించాలి



మంత్రి సీతక్కకు వినతి పత్రం అందిస్తున్న నేదునూరు వాసులు

కందుకూరు: సర్పంచ్ ఎన్నికలకు జనాభా ప్రాతిపదికన పాత పద్ధతిలోనే రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని నేదునూరుకు చెందిన పలువురు బుధవారం మంత్రి సీతక్కకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ సర్పంచ్ పోటీకి తమ గ్రామంలో రెండు సార్లు బీసీ, ఒక్కసారి ఎస్సీకి రిజర్వు అయిందన్నారు. మిగతా సందర్భాల్లో జనరల్‌గానే ఉందన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం సర్పంచులకు పదేళ్ల పాటు రిజర్వేషన్లు అమలు చేయడానికి నిర్ణయించిందన్నారు. ఈ రిజర్వేషన్‌తో రాజకీయంగా బలహీనంగా ఉన్న బీసీ, ఎస్సీ వర్గాలకు ఇబ్బందిగా మారిందన్నారు. గత ప్రభుత్వ జీఓను రద్దు చేసి జనాభా ప్రాతిపదికన పాత పద్ధతిలోనే రిజర్వేషన్లు అమలు చేయాలని మంత్రితో చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఎగిరిశెట్టి నర్సింహా, మాజీ వార్డు సభ్యులు ఇంద్రకంటి రవీందర్‌గౌడ్, అంకగళ్ల కుమార్, రాములు, సాటు మైసయ్య పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన జానకీరామ్



శుభాకాంక్షలు తెలియజేస్తున్న జానకీరామ్

తుక్కుగూడ: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పి శ్రీనివాస్‌రెడ్డిని బుధవారం పీసీసీ రాష్ట్ర కార్యదర్శి గోగికర్ జానకీరామ్ నగరంలో వారి నివాసాల్లో వేరు, వేరుగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే పేదల అభివృద్ధి సాధ్యమన్నారు.

ప్రేమ్‌కుమార్ సంస్మరణ సభను విజయవంతం చేద్దాం

చేవెళ్ల: హైదరాబాద్‌లోని తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరుగనున్న ప్రేమ్‌కుమార్ సంస్మరణ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఆలిండియా అంబేద్కర్‌యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేశ్, జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్‌లు పేర్కొన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలో బుధవారం ఈ సంస్మరణ సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ అంబేద్కర్ వాది, దళిత ఉద్యమ నేత, అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక సభ్యుడు, మాజీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ అని గుర్తు చేశారు. ఆయన సంస్మరణ సభను పెద్ద ఎత్తున నిర్వహించాలని సంఘం జాతీయ కోఆర్డినేటర్ వరుణ్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు వినయ్‌కుమార్‌లు పేర్కొన్నారు. యువజన సంఘం సభ్యులు ప్రవీణ్, శ్రీకాంత్, బిక్షపతి, శ్రీనివాస్, సీహెచ్ శివకుమార్, పి స్వామి, పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

షాద్‌నగర్‌రూరల్: గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కార్మికనేత పినపాకప్రభాకర్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని తపాలా కార్యాలయం వద్ద తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామీణ తపాలా ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటుగా వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. కమలాచంద్ర కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. బాల్‌రాజ్, శివాజీనాయక్, విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్‌కు పరామర్శ

యశోద ఆసుపత్రిలో ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పరామర్శిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: నగరంలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పరామర్శించారు. బుధవారం ఆయన ఆసుపత్రిలో కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తిరుమల తిరుపతి వేంకటేశ్వరుని ఆశీస్సులతో మాజీ సీఎం త్వరగా కోలుకోవాలన్నారు. త్వరాగా కోలుకొని ప్రజల ముందుకు రావాలని ఆకాంక్షించారు.

బకాయిలు చెల్లించాకే ఎన్నికలు

- మంత్రికి సర్పంచుల సంఘం సభ్యుల వినతి



మంత్రి సీతక్కతో సర్పంచుల సంఘం సభ్యులు

కొత్తూరు: రాష్ట్రంలో ఇప్పటి వరకు పంచాయతీలకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేసిన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూమన్నయాదవ్, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి అంబటి ప్రభాకర్‌ముదిరాజ్‌లు కోరారు. బుధవారం వారు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను హైదరాబాద్‌లోని కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీరాజ్ చట్టంలో పలు సవరణలు చేయాలని వారు ప్రస్తుత ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో 32శాతంగా ఉన్న బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసిన్నట్లు వారు పేర్కొన్నారు.

హామీలను అమలు చేస్తాం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను సన్మానిస్తున్న వేములనర్వ గ్రామస్తులు

కేశంపేట: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని వేములనర్వ గ్రామంలో బుధవారం యాచవరం శ్రీకాంత్‌రెడ్డి జ్ఞాపకార్థం యాచవరం మోహన్‌రెడ్డి నిర్మించిన బస్‌స్టాండ్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలను గత ప్రభుత్వం మాదిరిగా కార్యకర్తలకే అందిచలేమని, అర్హులైన ప్రతీ ఒక్కరిని గ్రామసభల ద్వారా గుర్తించి అందిస్తామన్నారు. ప్రజల దీవెనలతో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యిందని ఎమ్మెల్యే చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటైన రెండు రోజుల్లోనే రెండు హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుల మల్లేశ్, స్త్రీశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, పల్లె ఆనంద్‌కుమార్, జగదీశ్వర్, సురేశ్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, యాదయ్య యాదవ్, మనోహర్‌గౌడ్, రూప్లానాయక్, ఇబ్రహీం, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు తప్పనిసరి

తహశీల్దార్ అయ్యప్ప



మాట్లాడుతున్న తహశీల్దారు అయ్యప్ప

నందిగామ: 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ అయ్యప్ప సూచించారు. నందిగామలోని తహశీల్దారు కార్యాలయంలో బుధవారం బీఎల్‌ఓలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారికి ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి అర్హులు తప్పకుండా ఓటు నమోదు చేసుకోవాలని, దీంతో పాటు సవరణలు, ఏమైన ఓటర్‌కార్డులో పేర్ల తప్పులు, అడ్రస్, జండర్, వయస్సు వంటివి తప్పుగా ఉంటేవాటిని కూడా సరి చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సూచించారు. ఓటరు నమోదు సందర్భంగా బీఎల్‌ఓలు కీలకంగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించొదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు శ్రీనివాస్ గౌడ్, రోజా, బీఎల్‌ఓలు లింగం, శోభ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client Sri Padamati Dharma Reddy, S/o.Late P.Penta Reddy, R/o. H.No.6-2-36/1/6, Shivarampally, Rajendranagar Mandal, Ranga Reddy Dist., is entered into an agreement of sale with Sri N. Sudarshan Reddy, S/o. Late Bal Reddy, R/o.17-1-383/A/47, Vinay Nagar, Santoshnagar, Saidabad, Hyderabad in respect of Plot No.36, admeasuring 127.50 sq. yards or equivalent to 106.60 sq.mtrs, in Sy.No.123, situated at New Colony (other than Gramakantam) Gurramguda H/o. Nadergul Village, Balapur Mandal, Under Badangpet Municipal Corporation, Ranga Reddy Dist., bounded by North: 25' Wide Road, South: Plot No.35 and Neighbours Land, East: Plot No.37 and West: Neighbours Land, having purchased the same through sale deed document No.13839/2023 dt.29.11.2023 from Sri Jakkidi Sudhakar Reddy, S/o.Yadi Reddy and another Plot No.37, admeasuring 150 sq. yards or equivalent to 125.41 sq.mtrs, in Sy No.123, situated at New Colony (other than Grama kantam) Gurramguda H/o.Nadergul Village, Balapur Mandal, Under Badangpet Municipal Corporation, Ranga Reddy Dist., bounded by North: 25' Wide Road, South: Plot No.35, East: Plot No.38 and West: Plot No.36 having purchased the same through sale deed document No.13840/2023 dt.29.11.2023 from Sri Jakkidi Sudhakar Reddy, S/o.Yadi Reddy and paid advance part of sale consideration. Any person/s having any claim, right, title or interest in the above stated property may kindly intimate the undersigned with relevant documents to his/her title within (7) days of publication of this notice. Otherwise no claim from any person shall be entitled by our client in respect of this property in any manner what so ever.

Sd/- DONTHINENI SRINIVAS RAO, ADVOCATE
Office # Flat No.101, Sunanda Apartment, Saleem Nagar Colony, Malakpet, Hyderabad. Cell : 98491-54684